పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, ఆగస్టు 26, 2019 .

స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతీ అర్జీ, ఫిర్యాదు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో స్పందన కార్యక్రమంలో 2040 మంది అర్జీదారులు హాజరై జిల్లా కలక్టర్ డి .మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలక్టర్-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి తదితరులకు అందజేయగా, వాటి పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు అందజేసారు. రెవెన్యూకు సంబంధించి 650 అర్జీలు, మున్సిపాలిటీకి ఇళ్ళు, పింఛన్లు 1080, రేషన్ కార్డులకు 115, మున్సిపాలిటీ ఇళ్ళ స్థలాలు 125, ఆధార్ కు 80 అర్జీలు, ఫిర్యాదులు వచ్చాయి. కుటుంబ తగాదాలు, భూసమస్యలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కావాలని అదే విధంగా గృహాలు, ఫింఛన్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలపై అర్జీలు, ఫిర్యాదులు, వినతులు రాగా వాటిని నిర్ణీత సమయంలో త్వరితగతిన పరిష్కరించాలని కలక్టర్ ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, ప్రజావాణి హాలులో జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి, జేసి-2 జి.రాజకుమారి తదితరులు స్వీకరించగా, మేడపైన వివేకానంద హాలులో జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు అర్జీలు స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్ వెన్నెముక బాధితుల సంఘంనకు చెందిన దేశెట్టి కేశవ హరి ప్రసాద్ , షేక్ గౌస్, వెలిగట్ల శ్రీనివాస్ తదితరులు కలక్టర్ ను కలిసి ప్రభుత్వం తమకు మూడు వేలరూపాయలు పింఛన్ అందజేస్తుందని, ఎటూ కదలలేని స్థితిలో వీల్ ఛైర్ లోనే జీవిస్తున్నామని, మూడు వేల రూపాయల పింఛనును 10 వేల రూపాయలకు పెంచాలని కలక్టర్ కు అర్జీని అందజేయగా, దీని పై కలక్టర్ స్పందిస్తూ ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఫించన్ ఇవ్వడం జరుగుతుందని కలక్టరు తెలిపారు. అదే విధంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకుల ద్వారా వీల్ ఛైర్స్ అందజేస్తామని కలక్టరు తెలిపారు. ఆత్రేయపురం మండలం ఆత్రేయపురానికి చెందిన చిర్రా గవరయ్య సుమన్, కర్రి వెంకట శ్రీనివాస్, మానేపల్లి పుష్పరాజ్, మర్రేటి లోల్లాలు, కొండ సంపతిరావు తదితరులు కలక్టరును కలిసి గత సంవత్సరం నవంబరులో గేదెలు కొనుగోలు కొరకు రుణంనకు దరఖాస్తు చేయగా, పశుసంవర్ధక శాఖ గేదెలు కొనుగోలు చేసి ఇవ్వలేదని, అయితే ఆత్రేయపురం స్టేట్ బ్యాంకు వారు గత డిశంబరులో సదరు రుణం మంజూరు చేసామని, రుణం తిరిగి చెల్లించాలని డిమాండు చేస్తున్నారని కలక్టరుకు ఫిర్యాదు చేయగా, ఆంధ్రాబ్యాంకు ఎల్.డి.యం., పశుసంవర్ధక శాఖ జేడి శ్రీనివాసరావును విచారణ జరిపి పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. సామర్లకోటకు చెందిన వాసంశెట్టి దుర్గా భవానీ తన భర్త అప్పారావు 6 నెలల క్రితం మరణించారని, తన కుమారుడు ఎప్లాసిక్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్నాడని, దీని వైద్యానికి సుమారు 40 లక్షల

వరకు ఖర్చు కానుందని తన కుమారుని తన వేలలోని బోన్ మెరో కలిసినందున 25 లక్షలు వైద్యంనకు సరిపోతాయని రాయవెల్లూరు సియంసి వైద్య కళాశాల వారు వైద్యం చేయడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యానికి చర్యలు చేపట్టాలని కలక్టరు డియంహెచ్ఓను ఆదేశించారు. రాజమహేంద్రవరంనకు చెందిన విల్లూరి లక్ష్మి తన భర్త వెంకటేశ్వర్లు వాణిజ్యపన్నుల శాఖ ఆల్ కట్ గార్డెన్స్, రాజమహేంద్రవరంలో 29 సంవత్సరాలుగా కంటెన్జెన్సీ ఉద్యోగిగా పని చేస్తూ గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో కార్యాలయ విధులు  నిర్వహిస్తూ పెరాలసిస్ స్ట్రోక్ వచ్చిందని, మార్చి నెలలో మరణించారని, తనకు ఎటువంటి ఆదాయం లేనందున ఉద్యోగం మంజూరు చేయాలని కలక్టరుకు అర్జీని అందజేయగా, కమర్షియల్ టేక్స్ డిప్యూటీ కమీషనర్ ను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. రామచంద్రపురం చింతపల్లికి చెందిన యాదగని రాణి తన భర్త భద్రం  గత రెండు సంవత్సరాలుగా విడిచిపెట్టాడని తనకు ఇద్దరు పిల్లలని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని న్యాయం చేయాలని కలక్టరుకు ఫిర్యాదు చేయగా, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పిడిని విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు.

తరతరాలుగా అటవీ భూమల్లో నివసిస్తూన్న వారికి, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి మాత్రమే అటవీ భూములకు  సంబంధించి పట్టాలు యివ్వడం జరుగుతుందనీ ఇతరులకు అటవీ భూములపై ఎటువంటి హక్కు వుండదనీ జిల్లా జాయింట్ కలక్టర్ డా.జిలక్ష్మిశ తెలిపారు. సోమవారం కలక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమాల్లో భాగంగా వివేకానందహాలులో జాయింట్ కలక్టర్ తో పాటు డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు  అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు.  తుని మండలం డి.పోలవరం గ్రామానికి చెందిన రైతుకూలీలు తాము అటవీ భూములో వుంటూ వ్యవసాయం చేసుకొంటున్నామని, తాము సాగు చేస్తున్న భూములకు పట్టాలు యివ్వాలనీ జెసికు అర్జీదాఖాలు చేసారు.  ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ అటవీ భూములహక్కు చట్టం గురించి అర్జీదారులకు వివరించి, ఇతరులకు పట్టాలచ్చే అధికారం లేదని తెలిపారు.  అర్జీదారుల అర్జీలను పరిశీలించడం జరుగుతుందని జాయింట్ కలక్టర్ తెలిపారు.

పిఠాపురం పురపాలక సంస్థ పరిధిలో ఆవాసాల మధ్య నిర్వహిస్తున్న కోళ్ల ఫారం వలన స్థానికంగా నివశించే తమకు అనేక అనారోగ్యాలను గురౌతున్నామని వీటిని తొలగించాలనీ ఫిర్యాదు చేయగా దీనిపై జెసి స్పందిస్తూ మెడికల్ డిపార్టుమెంట్తో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విచారణ చేపట్టి 15రోజుల్లో సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

అదే విధంగా పలువురు అసైన్డ్ ల్యాండ్లో లే అవుట్ లు వేసి అమ్మకాలు నిర్వహిస్తున్నారని ఇటువంటి వాటినీ అరికట్టాలని సామర్లకోటకు చెందిన వారు ఫిర్యాదు చేయగా ఇలాంటి వాటిని గుర్తించి సంబంధిత లే అవుట్లను రద్దు చేయాలని జెసి ఆదేశించారు.

రమణయ్యపేటలో ప్రభుత్వ స్థలాలు అస్తవ్యస్త మవుతుననాయని, అదే విధంగా 22ఎ భూములను గుర్తించాలని కోరుతూ పలువురు అర్జీలు దాఖలు చేశారు.

**<u>ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన కలక్టరుః-</u>**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ కనెక్ట్ ఆనే కార్యక్రమం ద్వారా నాలుగు కంపెనీల్లో అమర రాజా, హెటిరో డ్రగ్స్, మెడ్ ప్లస్, ఐక్యా ఎగ్జిక్యుటివ్ లిమిటెడ్ లో 58 మంది అభ్యర్ధులకు ఉద్యోగ నియామక పత్రాలను కలక్టరు అందజేసారు. వీరికి 10,500/- నుండి 14,000/- వరకు జీతం ఉంటుందని, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని సద్వినియోదగం చేసుకోవాలని కలక్టరు సూచించారు. ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ధ డి.ఎస్.డి.ఓ. బి.ధేనుకా నాయక్ మాట్లాడుతూ  మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని కంపెనీలు, సంస్ధలలో ఉపాధి, ఉద్యోగ  అవకాశాల కల్పనకు నైపుణ్యాభివృద్ధికి శిక్షణ ఇచ్చి  ప్లేస్ మెంట్స్ కల్పించడం జరుగుతుందని యువత దీనిని వినియోగించుకోవాలన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కొరకు 18004252422 టోల్ ఫ్రీ నెంబరుకు సంప్రదించాలని, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ చదివిన వారు అర్హులని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

(సమాచార శాఖ చే జారీ )